పత్రికా ప్రకటన
తేదీ: 25 ఏప్రిల్ 2026
సంప్రదించండి: contactus@libtech.in **| 9108879068**
సంస్థ: లిబ్‌టెక్ ఇండియా — **www.libtech.in**

## పని, ఆదాయం మరియు కార్మికుల సంఖ్యలో క్షీణత: తెలంగాణలో **MGNREGA (2025-26)**

తెలంగాణకు సంబంధించి లిబ్‌టెక్ ఇండియా విడుదల చేసిన తాజా MGNREGA (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం) నివేదిక , 2024-25 తో పోలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కల్పనలో వ్యవస్థాగతంగా తగ్గుదల ఉందని వెల్లడిస్తోంది. MGNREGA నుండి VB-GRAM G (వికసిత్ భారత్—గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ)) వైపు పరివర్తన (transition) జరుగుతున్న తరుణంలో ఈ నివేదిక ప్రాధాన్యతను సంతరించుకుంది. సాంకేతికంగా ఉపాధి హామీ చట్టం రద్దు అయినప్పటికీ, VB-GRAM G ఇంకా పూర్తిగా అమలులోకి రాకపోవడంతో ప్రస్తుతం ఉపాధి హామీ చట్టమే అమలులో కొనసాగుతోంది

అయితే, పని ప్రదేశంలో హాజరు కోసం యాప్ వినియోగం (**NMMS),** తప్పనిసరి **eKYC** వంటి కఠినమైన సాంకేతిక నిబంధనలు క్షేత్రస్థాయిలో అమలును ప్రభావితం చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా పథకం పనితీరుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

ప్రత్యేకంగా చెబితే తప్ప ఈ విశ్లేషణలో 2025–26 డేటా ను 2024–25 డేటా తో పోల్చడం జరిగింది. విస్తృతంగా  విశ్లేషణను పరిశీలించాలనుకునే పాఠకుల కోసం పూర్తి నివేదిక కు సంబంధించిన సెక్షన్ సంఖ్యను ఇచ్చాము.

### ప్రధాన ఫలితాలు - ఉపాధి

రాష్ట్రంలో ఉపాధి కల్పన విషయంలో 2020-21 ఆర్థిక సంవత్సరం తర్వాత ఇదే అత్యంత కనిష్ఠ పనితీరు. పనిచేసిన కుటుంబాలు, పని దినాలు మరియు 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు వంటి కీలక సూచికల ద్వారా ఇది స్పష్టంగా కనిపిస్తోంది.

- పనిలో పాల్గొనడం లో తగ్గుదల: ఉపాధి పొందిన కుటుంబాలు మరియు కార్మికుల సంఖ్య లో వరుసగా 17.4% మరియు 20.3% గణనీయమైన తగ్గుదల నమోదు కాగా, నమోదైన మొత్తం కుటుంబాల సంఖ్యలో 1.6% స్వల్ప తగ్గుదల నమోదైంది. (సెక్షన్ - 2.2)

- ఉపాధి కల్పనలో **40.6%** భారీ కోత**:** మొత్తం పని దినాలు (Person-days) 1222.11 లక్షల నుండి 726.08 లక్షలకు తగ్గాయి. ఇది జాతీయ స్థాయిలో తగ్గుదల (20.6%) కంటే దాదాపు రెట్టింపు. (సెక్షన్ - 2.3)
- సగటు పనిదినాలలో **28.1%** తగ్గుదల**:** సగటు పనిదినాలు 45.80 నుండి 32.93కి గణనీయంగా తగ్గాయి. రాష్ట్ర సగటు పనిదినాలు 32.93 కాగా, జాతీయ సగటు 43.18గా ఉంది. ఇది జాతీయ ధోరణి నుండి రాష్ట్రం ఏ విధంగా వెనుకబడిందో సూచిస్తోంది. (సెక్షన్ - 2.3)
- **100** రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాల్లో **75.3%** భారీ తగ్గుదల**:** 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాల సంఖ్య 0.93 లక్షల నుండి 0.23 లక్షలకు పడిపోయింది. దీని ఫలితంగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 3.5% కుటుంబాలు 100 రోజులు పూర్తి చేసుకోగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య కేవలం 1%కి పడిపోయింది. (సెక్షన్ - 2.3)

ప్రధాన ఫలితాలు – త్రైమాసిక వారీ విశ్లేషణ

సంవత్సరం ప్రారంభంలో పనిదినాలలో తీవ్రమైన నష్టంతో మొదలై, నిష్పత్తి పరంగా మరియు సంఖ్యాపరంగా కూడా క్షీణత కొనసాగి, ఆపై చివరి మూడు నెలల్లో స్వల్ప మెరుగుదల నమోదైంది.

- మొదటి మూడు త్రైమాసికంలో పనిదినాలు గణనీయంగా తగ్గాయి: మొదటి త్రైమాసికంలో 48.8% భారీ తగ్గుదల నమోదైంది. ఇది రెండో త్రైమాసికంలో 27.9% మరియు మూడవ త్రైమాసికంలో 20.4% తగ్గుదలతో కొనసాగింది. అయితే నాలుగో త్రైమాసికంలో 2.1% స్వల్ప వృద్ధి నమోదైన ప్పటికీ, గత త్రైమాసికాల్లో జరిగిన నష్టాన్ని ఇది పూడ్చలేకపోయింది (సెక్షన్ - 2.4).
- **496.03** లక్షల పనిదినాల నష్టం**:** 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే, MGNREGA యొక్క కీలకమైన మొదటి త్రైమాసికంలోనే 477.26 లక్షల పనిదినాల నష్టం నమోదు కాగా, రెండవ మరియు మూడవ త్రైమాసికాలలో వరుసగా 16.61 మరియు 5.45 లక్షల పనిదినాల నష్టం నమోదైంది. నాల్గవ త్రైమాసికంలో మాత్రం 3.29 లక్షల పనిదినాలతో స్వల్ప వృద్ధి కనిపించింది. (సెక్షన్ - 2.4)

ప్రధాన ఫలితాలు – జిల్లా వారీ విశ్లేషణ

పనిదినాల తగ్గుదల రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సమానంగా కనిపించింది**.**

- అన్ని జిల్లాల్లో తగ్గుదల**:** ప్రతి జిల్లాలోనూ పనిదినాల సంఖ్య తగ్గింది. రాష్ట్రంలోని మొత్తం 32 జిల్లాలలో 28 జిల్లాలలో 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 30% నుండి 57% మధ్య తగ్గుదల నమోదైంది. (సెక్షన్ - 3)

ప్రధాన పరిశోధన ఫలితాలు – తగ్గుతున్న కార్మిక శక్తి

కుటుంబ రిజిస్ట్రేషన్లలో తగ్గుదలతో పాటు, జాతీయ స్థాయి పోకడలకు విరుద్ధంగా రాష్ట్రంలో కొత్త చేరికల కంటే తొలగింపులే ఎక్కువగా జరిగాయి.

- తగ్గుతున్న కార్మికుల సంఖ్య: జాతీయ స్థాయిలో తొలగింపుల కంటే కొత్తగా చేరే వారు ఎక్కువగా ఉండగా, దానికి విరుద్ధంగా తెలంగాణలో 0.83 లక్షల జాబ్‌కార్డులు మరియు 4.02 లక్షల మంది కార్మికులు నికరంగా తొలగించబడ్డారు. (సెక్షన్ - 4)

ప్రధాన పరిశోధన ఫలితాలు – తగ్గిన ఆదాయాలు

సగటు వేతనం పెరిగినప్పటికీ, **2025-26** ఆర్థిక సంవత్సరంలో ఉపాధి రోజులు తగ్గడం వల్ల కుటుంబ స్థాయి ఆదాయాలు, వేతనాలు గణనీయంగా తగ్గాయి.

- వేతనాలు పెరిగినప్పటికీ తగ్గిన ఆదాయం: 2024-25 ఆర్థిక సంవత్సరంలో ₹9,770గా ఉన్న సగటు గృహ ఆదాయం, 2025-26లో ₹8,766కు పడిపోయింది. ఇది ఒక కుటుంబానికి సగటున ₹1,004 నష్టాన్ని సూచిస్తుంది. అదే సమయంలో, రోజుకు సంపాదించే సగటు వేతనం ₹213.32 నుండి ₹266.19కి పెరిగింది. (సెక్షన్ - 5.2)
- **₹674.26** కోట్ల భారీ నష్టం: మొత్తం ఉపాధి కల్పన తగ్గడం వల్ల, కార్మికులు సంపాదించిన మొత్తం వేతనాలు 2024-25లో ₹2,607.01 కోట్ల నుండి 2025-26లో ₹1,932.75 కోట్లకు పడిపోయాయి. దీనివల్ల రాష్ట్రవ్యాప్త కార్మికులకు ₹674.26 కోట్ల మేర ఆదాయ నష్టం వాటిల్లింది. (సెక్షన్ - 5.1)

ప్రధాన పరిశోధన ఫలితాలు – బలహీన వర్గాలు

**2025-26** ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ కార్మికులు ఆదాయంలో అసమానమైన నష్టాన్ని ఎదుర్కొన్నారు.

- ఎస్సీ **&** ఎస్టీ కార్మికుల వేతనాల్లో **38%** నష్టం: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ కార్మికులు 2024-25లో ₹1,102.14 కోట్లు సంపాదించగా, 2025-26లో కేవలం ₹846.21 కోట్లు మాత్రమే సంపాదించగలిగారు. రాష్ట్రం ఎదుర్కొన్న మొత్తం ₹674.26 కోట్ల ఆదాయ నష్టంలో, ఎస్సీ/ఎస్టీల వాటానే ₹255.93 కోట్లు (38%) ఉండటం ఆందోళనకరం. (సెక్షన్ - 5.3)

లిబ్‌టెక్ ఇండియా: కీలక అంశాలు

- ఉపాధి తగ్గుదల రాష్ట్రవ్యాప్తంగా మరియు నిరంతరంగా కొనసాగుతోంది. (సెక్షన్ - 3)
- పని లభ్యత తగ్గడం మరియు కార్మికుల తొలగింపు అనే రెండు కారణాల వల్ల ఈ క్షీణత చోటుచేసుకుంది. (సెక్షన్ - 2 & 4)
- వేతనాలు పెరిగినప్పటికీ, పని దొరక్కపోవడం వల్ల నికర ఆదాయ నష్టాలు గణనీయంగా ఉన్నాయి. (సెక్షన్ - 5)
- ఆదాయ క్షీణత భారాన్ని బలహీన వర్గాలు అసమానంగా మోస్తున్నాయి. (సెక్షన్ - 5)

నివేదిక గురించి

లిబ్‌టెక్ ఇండియా MGNREGA ట్రాకర్, ఉపాధి ధోరణులు, శ్రామిక శక్తి భాగస్వామ్యం మరియు మినహాయింపు నమూనాల పై గణాంక ఆధారిత విశ్లేషణను అందిస్తుంది. సంక్షేమ పథకాల అమలులో క్షేత్రస్థాయి వాస్తవాలను అర్థం చేసుకోవడానికి దీనిని పాత్రికేయులు, పౌర సమాజ సంస్థలు మరియు విధాన రూపకర్తలు విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.

పూర్తి నివేదికను ఇక్కడ యాక్సెస్ చేయండి: [లింక్]